

సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలి

నెల్లూరు అర్బన్ : సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, నెహ్రూ యువకేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నెల్లూరు బాలాజీ నగర్ లోని గీతామయి వద్దుల ఆశ్రమంలో స్వామి వివేకానంద జయంతి, యువజన వారోత్సవాలలో భాగంగా వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడు పదిమందికి మనం సహాయ పడినప్పుడే మన మనసుకు నిజమైన సంతృప్తి కలుగుతుందని తెలియ జేశారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొండూరు హరి నారాయణ రెడ్డి మాట్లాడారు. అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, గీతామయి వద్దుల ఆశ్రమం అధినేత తమ్మినేని పాండు, భవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి -నెల్లూరు : సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గతంలో చేసిన హామీలు అమలు చేయాలని కోరుతూ చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 36వ రోజుకు చేరాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల రోజు సైతం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న దీక్షలు చేస్తూ తమ నిరసన తెలిపారు. సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సంయుక్తంగా మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వారి వారి క్యాంపు కార్యాలయాల్లో కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతిపత్రాలను అందజేశారు. నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు కొండ్రెడ్డి రంగారెడ్డి, పలువురు వైసిపి కార్పోరేట్లను కలిసి వినతి పత్రం అందజే శారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తమ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లో ప్రమోట్ చేయాలని కోరారు. వర్కర్స్ తో సమానంగా వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలకు పెంచాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, ప్రమోషన్ వయోపరిమితిని 50 సంవత్సరాలకు పెంచాలని,సర్వీస్లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, పి.సూర్యనారాయణ, సంపూర్ణమ్మ, కుమారి, సుమతి ఉన్నారు.

ఎంపి వేమిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు

ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న, అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు

ఎపి పిసిసి అధ్యక్షురాలిగా

షర్మిల నియామకం శుభపరిణామం

డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమిస్తూ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ చేవూరు దేవకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన ఆయన విడుదల చేశారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పార్టీ పెద్దలు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర దేశ ప్రజల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ హర్షించదగ్గ నిర్ణయాలను తీసుకొని, చారిత్రాత్మక ఆసక్తికర రాజకీయాలను చేయడంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సరిపోటి కలిగిన రాజకీయ పార్టీలు దేశంలో రాష్ట్రంలో ఖచ్చితంగా లేవని స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యలను చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్‌లో బలోపేతం చేసేందుకు ఎనలేని సేవలను అందించినందుకు అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సి.డబ్లూ.సి స్థాయిలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతనంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన వై.ఎస్.షర్మిల ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజల్ని చిన్నాభిన్నం చేస్తున్న తీరును రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యే రీతిలో బహిర్గంచేసి, మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి బిడ్డగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతూ పార్టీకి విశిష్ట కషి చేయాలని సూచనలు చేశారు.

చేవూరు దేవకుమార్‌రెడ్డి

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం వెనక నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వాముల అన్న ప్రసాద వితరణ నూతన భవనానికి సంస్కృతి స్కూల్ యాజమాన్యం మంగళవారం భారీ విరాళాన్ని అందజేసింది. పట్టణంలోని గుర్రం వారి పాలెంలో ఆ పాఠశాల స్కూల్ డైరెక్టర్ కొంకా లక్ష్మీ నరసిం హం, వారి కుమారుడు సంస్కృతి స్కూల్ చైర్మన్ కొంకా చంద్రశేఖర్ రూ. 2,00,016 విరాళాన్ని అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులకు అందజేశారు. కొంకా చంద్రశేఖర్‌కి అయ్యప్ప సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు కె ఎస్ వెంకటేశ్వర్లు,ఇస్కాల వెంకట నరసింహం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచు రామయ్య , దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరస్వామి ఉన్నారు.

ఐఎఫ్‌సి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుడ్లూరు : ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్‌టి కాలనీలో నివసించే పేదలు, వృద్ధులు, విక లాంగులకు దుప్పట్లు, బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం చలి ఎక్కువ ఉన్న నేపథ్యంలో వీటిని తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా వాటిని అంద జేశారు. ముఖ్య అతిథిగా గుడ్లూరు ఎస్ఐ కె.ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రెటరీ షంషేర్, ట్రెజరర్ హఫీజ్,ఆయుబ్ ఖాన్ పఠాన్, షంషఉద్దీన్ అంజయ్య, చలపతి, కె అంకమ్మ రావు, రహతుల్లాహ్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి- కందుకూరు : సంక్రాంతి పర్వదినం సందర్భంగా విశ్రాంత సిఐ ఇనకొల్లు మాలకొండయ్య పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. మాలకొండయ్య మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి ప్రతి సంక్రాంతి రోజున పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరి దేనిలో ఉన్నదని ఆయన అన్నారు. కమ్యూనికేషన్ ఏఎస్ఐ కోలా చంద్రశేఖర్,ఆల్ ఇండియా వాసవి సత్రాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, లెక్చరర్ మలిశెట్టి రాజారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలం మాచర్లవారిపాలెం గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యా దాత నాయుడు ఆదికేశవుల రెడ్డి ఇంట నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబ రాన్నంటాయి. తోటపల్లి గూడూరు, తోటపల్లి, మాచర్లవారి పాలెం, నక్కావారి పాలెం, డక్కిలి వారిపాలెం త దితర గ్రామాల ప్రజల మధ్య ఆదికేశవుల రెడ్డి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. రెండు వేల మంది పేద ప్రజలకు దుప్పట్లను పంపిణీ చేస్తుండడమే కాకుండా విందు భోజనాలు సిద్ధం చేసి, వారి మధ్య కూర్చొని భోజనం చేయడం తనకెంతో సంతోషాన్ని కలిగి స్తుందని ఆధికేశవులు రెడ్డి తెలి పారు. కార్యక్రమంలో నాయుడు వెంకట నర్సారెడ్డి నాయుడు, అమతేష్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇంగిలేల బాలకష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా తెప్ప ఉత్సవం

ప్రజాశక్తి-ఉలవపాడు : కనుమ పండుగ సందర్భంగా ఉలవపాడులోని వేణుగోపాల స్వామి వారి తెప్పోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామం నడిబొడ్డున గల కోనేరులో విద్యుత్ దీపాలం కరణతో వేణుగోపాల స్వామి వారిని ప్రత్యేక పూలంకరణలతో వేద పండితుల మధ్య మేళతాళాలతో తెప్పోత్సవం వైభవంగా జరిగింది. వేణుగోపాల్ స్వామి ఆలయ ధర్మకర్త సుదీష్ చంద్రా రెడ్డి, పర్యవేక్ష ణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె పెంచల వరప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరిగింది.

అట్టహాసంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

ఎడ్ల బండలాగు పోటీలను ప్రారంభిస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని కాకుటూరు బస్టాండ్ సెంటర్లో నియోజకవర్గ టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను నాగేశ్వరరావు, టిడిపి నాయకురాలు ఉన్నం నళినీ దేవి జండా ఊపి ప్రారంభించారు ఈ పోటీలకు జూనియర్ విభాగంలో 11 ఎడ్ల జతలు, సీనియర్ విభాగంలో 15 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన జూనియర్ విభాగంలో 11 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. 18 క్వింటాల్ల బరువు గలిగిన పందెం బండను 20 నిమిషాల్లో ఎక్కువ దూరం లాగిన్ ఎడ్ల జతకు మొదటి బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పోటీలలో మొదటి బహుమతి పొందిన ఎడ్ల జతకు 1,10, 000 రెండో బహుమతిని 90, 000 మూడవ బహుమతి 70, 000 నాలుగవ బహుమతి 60, 000 ఐదో బహు మతి 50,000 ఆరో బహుమతి 45, 000 ఏడో బహుమతి 40, 000 8వ బహుమతి 35, 000 9వ బహుమతిగా 30000 ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎడ్ల జతకు కన్సోలేషన్ బహుమతిగా 15000 ఇవ్వ నున్నట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన ఎడ్ల జతలకు నేడు ఇంటూరి నాగేశ్వరరావు చేతులు మీదుగా బహుమతులు ఇవ్వనున్నారు. టిడిపి నాయకురాలు ఉన్నం నళిని దేవి మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ పొడపాటి నరసింహం పొడపాటి సుధాకర్ ఉన్నారు.

ఎడ్ల బండలాగుడు పోటీలను తిలకిస్తున్న దృశ్యం

ఘనంగా సంక్రాంతి సంబరాలు

వలేటివారిపాలెం మండలంలో..

ప్రజాశక్తి- వలేటివారిపాలెం కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 'మన ఊరు - మన సంక్రాంతి కార్యక్ర మాలను మండలంలోని కాకుటూరు బస్టాండ్ వద్ద అట్టహాసంగా నిర్వహించారు. గ్రామ పార్టీ నాయకుడు పొడపాటి సుధాకర్ సారథ్యంలో మహిళలకు నియోజ కవర్గస్థాయి ముగ్గుల పోటీలు, రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు ఏర్పాటు చేశారు. కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించగా, మాజీ ఎంఎల్ఎ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం పాల్గొన్నారు.

15వ తేదీ సోమవారం సాయంత్రం ముగ్గుల పోటీలు నిర్వహించగా, 150 మందికి పైగా మహిళలు పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు కుసుమకుమారి, నల్లూరి శ్రీదేవి జడ్జిలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. మొదటి మూడు బహుమతులు వరుసగా శివరాత్రి సులోచన (కందుకూరు), దామా ఉమా మహేశ్వరి (దూబగుంట), కుమారి (ఉలవపాడు) గెలుచుకున్నారు. వీరికి వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, స్మార్ట్ టీవీలను ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర నాయ కుల చేతుల మీదుగా అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు వారి వెంట వచ్చిన సహాయకులకు అందరికీ ప్రత్యేక బహు మతులు అందిం చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కార్యక్ర మానికి వచ్చిన అతిథులంతా నిర్వాహకులు పొడపాటి సుధాకర్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, పార్టీ నాయ కురాలు ఉన్నం నళినీదేవి అతిథిగా పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం ఉన్నారు.

తోటపల్లిగూడూరు : సంక్రాంతి అచ్చ తెలుగువారికి అత్యంత ముఖ్యమైన పర్వదినమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు రాజగోపాల్ రెడ్డి సతీమణి సోమిరెడ్డి శతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలో తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యాన అత్యంత కోలాహలంగా సంక్రాతి ముగ్గుల పోటీలు జరిగాయి. టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మాజీ సోమిరెడ్డి శతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని తెలిపారు. సంక్రాంతి పల్లెల, రై తుల పాడిపంటల పండుగ, ప్ర జలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కతిక మూలాలకు విలువ ఇచ్చే అతి పెద్ద పండుగని అభివర్ణించారు. మహిళలు పోటాపోటీగా వేసిన రంగవల్లులను పరిశీలించి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ మండల నాయకులు మన్నెం జితేంద్ర, శివయ్య, సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తోటపల్లి గూడూరులో..

18న ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాలు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం కందుకూరులో ఘనంగా నిర్వహి స్తున్నట్లు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. 18వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం మొదలవు తుందన్నారు. తొలుత పామూరు బస్టాండ్ వద్దనున్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పిం చనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడినుంచి ర్యాలీగా వెంగమాంబ కళ్యాణ మండపం చేరుకొని బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులు, నియోజకవర్గ ప్రజలు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. 17వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు వలేటివారిపాలెం మండలంలోని పోకూరులో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుదన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా సీనియర్ నేతలు, ఎంఎల్ఎలు, ఇన్‌ఛారుజలు హాజరవుతారని తెలిపారు. దివి శివరాం మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎన్టీఆర్ వర్ధంతికి విస్తత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మండల పార్టీల అధ్యక్షులు, గ్రామాల్లోని సీనియర్ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎక్కువమంది హాజరయ్యేలా చూడాలని కోరారు. పార్టీ నాయకురాలు ఉన్నం నళినీదేవిమాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు ఉన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్

ఐక్యత కోసం ఆటలు..

ప్రజాశక్తి - కందుకూరు : ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో కందుకూరు ఆరో వార్డు సుందరయ్య నగర్‌లో ఆటల పోటీలు మంగళవారం జరిగాయి. ఈ ఆటల పోటీల్లో సుందరయ్య నగర్ నివాసులందరూ పాల్గొన్నారు. ముగ్గుల పోటీ, కుర్చీలాట, కబడి, పాటలు ,డాన్స్ పోటీలు యువతీ యువకులకు జగావి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మహిళా సంఘం నాయకులు ఎస్కే మల్లికా అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో సిఐటియు నాయకుడు ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ ప్రజలు పెరిగిన ధరలు చాలీచాలని సంపాదనలతోటి అప్పుల పాలు అవుతున్నారన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో, కులం పేరుతో విడగొడుతున్నారన్నారు.ఐద్వా నాయకులు ఎం పద్మ, ఎస్కే అస్మా కాలనీవాసులు పాల్గొన్నారు. ఎస్.కె మల్లికా మాట్లాడుతూ ఆటల పోటీల్లో పాల్గొన్న వారికి ఆటల పోటీలు జరపడం కోసం ఆర్థికంగా సహకరించిన వారందరికీ ఐద్వా తరపున ఎస్.కె మల్లిక ధన్యవాదాలు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని శాకావరం, కొండ సముద్రం గ్రామాల సమీపంలోని పొలాల్లో వలేటివారిపాలెం, లింగసముద్రం ఎస్ఐలు బాల మహేంద్రా నాయక్ బాజీ బాబులు తమ సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేశారు. వారి నుంచి రూ లక్ష వరకూ నగదు స్వాధీనం చేసు కున్నారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు వారు తెలిపారు.

గుడ్లూరు : మండలంలోని పూరేటిపల్లి, పెద్దలాటారపి, రాళ్లపాడు గ్రామాల్లో కోడి పందేలు, పేకాట వంటి జూద కార్యక్రమాలు నిర్వహిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోడి పుంజులు, నగదు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద లాటరఫీ గ్రామంలో నలు గురు కోడి పందెం రాయుళ్లను అరెస్టు చేశారు. నాలుగు పుంజులను స్వాధీనం చేసుకున్నారు. రాళ్లపాడులో నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పూరేటి పల్లెలో నలుగురు పందె రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు.

ముగ్గుల పోటీలు

నెల్లూరు : స్థానిక 30 వ డివిజన్ వైయస్సార్ నగర్ , ఎరుకల కాలనీ నందు సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు స్థానిక డివైఎఫ్ఐ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా యువతీ యువకులు పెడదారిన పడే ప్రమాదం ఉన్న కోడిపందాలు, జూదం, తాగుడు తదితర వ్యసనాలు బారిన పడకుండా డివైఎఫ్ఐ యువతీ యువకులలో స్నేహభావం, మతసామ రస్యం, దేహదారుద్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఆటల పోటీలు మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.స్థానిక నాయకులు చిన్న అబ్బయ్య స్థానిక మహిళా సంఘం నాయకులు వెంకటేశ్వరమ్మ, వెంకటమ్మ,మల్లీశ్వరి, వనమ్మ, పద్మ, పోలమ్మ, బుజ్జమ్మ, రాఖిలమ్మ డివైఎఫ్ఐ నాయకులు చెన్నయ్య, పోలయ్య, రమేష్ ,పెంచలయ్య, సీనయ్య స్థానికులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో విఆర్ఒ దుర్మరణం

ప్రజాశక్తి -దగదర్తి : దగదర్తి సున్నపు బట్టి మార్గమధ్యలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విఆర్ఒ పుల్లయ్య (45) సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందాడు. పోలీసుల సమాచారం మేరకు.. అల్లూరికి చెందిన పుల్లయ్య గతంలో అల్లూరి విఆర్ఒగా పనిచేశారు. బదిలీపై దగదర్తికి వచ్చారు. మంగళవారం అసైన్మెంట్ భూములకు సంబంధించి ఈకేవైసీ పూర్తి చేయాలన్న ఉద్దేశంతో మంగళవారం కార్యాలయానికి వచ్చినట్లు తెలుస్తుంది. సాయంత్రం ఏడు గంటల సమయంలో బయలుదేరిన విఆర్ఒ పుల్లయ్య సున్నపు బట్టి సమీపంలోకి వచ్చేసరికి ప్రమాదవశాత్తు మట్టి రొడ్డెక్కి తల రోడ్డుకి గుద్దుకోవడంతో తల నుంచి రక్తస్రావం అధికమై సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. దగదర్తి ఎస్ఐ విజయ్ కుమార్ ప్రమాద ఘటన గురించి తెలియగానే వీఆర్వో ప్రాణాలను కాపాడేందుకు శతవిధాల ప్రయత్నించారు. మతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిసింది. మతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృతిచెందిన పుల్లయ్య

పోటీలను ప్రారంభిస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ 13, 14, 15, 16 తేదీలలో ఆత్మకూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి ఆటల పోటీలు కొనసాగుతున్నాయి. సోమవారం షటిల్ ప్రాంగణాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.సంధాని ప్రారంభించారు. షటిల్ ఆటలు బ్యాడ్మింటన్ నేషనల్ ఛాంపియన్ మల్లిక శీను ఆటను ప్రారంభించారు. ఈ షటిల్ పోటీలలో ఫస్ట్ ప్లేస్ ఉదయ భాస్కర్, కృష్ణ టీమ్ విన్నర్‌గా నిలిచారు. సెకండ్ ప్లేస్ శివ, అశోక్ టీమ్, రన్నర్ టీమ్‌గా నిలిచారు. థర్డ్ ప్లేస్‌లో సుబ్బు, హేమన్ టీంగా నిలిచారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు నంద శీను, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఖాదర్ బాషా, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, ఆళ్ల హజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిఆర్‌కు ఘన నివాళులు

రెడ్‌క్రాస్‌లో డి.ఆర్. వర్ధంతి

ప్రజాశక్తి-కావలి

సోమవారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ డిఆర్ కావలి ప్రాంతంలో మొట్టమొదటి రెడ్‌క్రాస్ సభ్యులని పేర్కొన్నారు. వారు తమ విద్యాసంస్థలలో జూనియర్ రెడ్‌క్రాస్ విభాగాలను ప్రారంభించి, కావలి ప్రాంతంలో రెడ్‌క్రాస్ ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. ప్రముఖ రక్తదాత పెళ్లకూరు గోపీకృష్ణ ద్వారా విశ్వోదయ విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించి, రక్తదాన ఉద్యమానికి కూడా నాంది పలికారని వివరించారు. కార్యక్రమంలో గంధం ప్రసన్నాంజనేయులు, పేరూరి కొండలరావు, కోర్నిపాటి హరినారపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డి.ఆర్.కు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ ఆధ్వర్యంలో ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలో మంగళవారం దాతృశీలురు, విద్యాదాత, విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ "డి.ఆర్.వర్ధంతి సందర్భంగా రామ్ సెంటర్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి ,సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, ఎపి యానాది సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.కనకయ్య, గిరిజనులు పాల్గొని నివాళులర్పించారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్యాసంస్థలు స్థాపించారని డి.ఆర్. ఆశయాలను వివరించి, చదువు ప్రాముఖ్యతను వివరించారు. డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్. నైతిక విలువలకు, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనమని, లక్షలాది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన దార్శనికుడు, విద్యాదాత అని నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి మాట్లాడుతూ బాల కార్మికులుగా ఎవ్వరూ ఉండరాదని, పిల్లలను బాగా చదివించాలని గిరిజనులను కోరారు. గిరిజనులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని గత 35 రోజుల నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సంక్రాంతి పండుగ రోజులలో కూడా అంగన్‌వాడీలు సమ్మెలో పాల్గొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించమని తెలిపారు. ఎన్నో చట్టాలకు భయపడేది లేదని తమ నిరవధిక సమ్మె ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం మాజీ పట్టణ కార్యదర్శి ఎం.ఎ.నాగేంద్ర, ఎఐటియుసి యూనియన్ నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలు

రెండు బైక్‌లు ఢీ

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై డిసిపల్లి పొగాకు బోర్డు సమీపంలో ఎదురెదురుగా వస్తున్న బైక్ - స్కూటీ ఢీ కొన్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని 108వాహనంలో ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారు కడప జిల్లా గోపవరం మండలం శ్రీనివాసపురం వాసి నరసింహులు, అనంతసాగరం మండలానికి చెందిన వెంకటేశ్వర్లుగా గుర్తించారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ విశ్వనాథరెడ్డి

అలరించిన రంగవల్లులు

ప్రజాశక్తి-మర్రిపాడు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్నారై కె.వి.రమణారెడ్డి సహకారంతో చిలకపాడు గ్రామంలో ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలోవిజేతలైన మహిళలకు మర్రిపాడు ఎస్ఐ పి.విశ్వనాథరెడ్డి చేతుల మీదుగా ఏడుగురికి రూ.2వేల చొప్పున రూ.14వేలు అందజేశారు. తిక్కవరంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలో విజేతలైన వారికి ఎంపిపి గంగవరపు లక్ష్మీదేవి, శ్రీనివాసులు నాయుడు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ జిల్లా జాయింట్ సెక్రటరీ నారాయణస్వామి, యువ నాయకులు గంగినేని విజయ్‌కుమార్, సచివాలయ కన్వీనర్ బోయపాటి నాగేశ్వరరావు, ముప్పాళ్ల తిరుపతి, బోయపాటి సుబ్బరాయుడు, పోతులూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండల కేంద్రంలో మర్రిపాడు యూత్ ఆధ్వర్యంలో మహిళలకు యువకులకు నిర్వహించిన పలు ఆటల పోటీలలో విజేతులైన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యూత్ గంగినేని ప్రసాద్, రిషి గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువత

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని తిక్కవరంలో సంక్రాంతి సందర్భంగా ఇనకుర్తి.నాగార్జున జ్ఞాపకార్థం ఇండియన్ రెడ్‌క్రాస్ నెల్లూరు వారి సహకారంతో ఇనకుర్తి.నాగార్జున మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనువాసులు నాయుడు మండల వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనువాసులు నాయుడు మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి స్నేహితుడు కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. చుట్టుపక్కల గ్రామాల యువత తిక్కవరం గ్రామ యువతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మెట్టప్రాంత గ్రామాలలో రక్తదాన క్యాంపులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయని, రక్త కణాలు తగ్గినప్పుడు రక్తం కావాల్సి వస్తుందని, ఇలాంటి రక్తదాన క్యాంపులు పెట్టడం ద్వారా మనకు రక్తం సులభంగా అందుతుందన్నారు. మారుమూల ప్రాంతాలలో యువతలో రక్తం ఇచ్చేంత చైతన్యం రావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో 53మంది రక్తదానం చేశారన్నారు. కార్యక్రమంలో వైసిపి సేవాదళ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణస్వామి, గోవర్ధన్, జనకుర్తి నాగార్జున, మిత్రమండలి సభ్యులు గంగినేని విజయ్ కుమార్, బోయపాటి నాగేశ్వరరావు, బత్తిన సుధాకర్, గంగినేని నరేష్, తాటికొండ వినోద్, రాటకొండ భవదీప్, పవన్, సింహాద్రి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో వాహనాలను నడపాలి

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి

వాహనాన్ని నడిపే సమయంలో కేవలం 6సెకన్లు ఏకాగ్రత తప్పినా, ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రముఖ రొటేరియన్, వ్యక్తిత్వ వికాస శిక్షకులు, శ్రీలక్ష్మి పారా మెడికల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను ప్రారంభించారు. మొదటిరోజు కార్యక్రమంగా గేట్ మీటింగ్ నిర్వహించి, ప్రమాదరహిత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి కారణంగా సిబ్బందితో పాటు, వినియోగదారులలో కూడా అసహనం పెరిగిందన్నారు. అసహనం మొదటి ప్రమాదహేతువు అన్నారు. ప్రపంచంలో ఏ మనిషైనా 6సెకన్లకు మించి రెండుపనులు ఒకేసారి చేయడం లేదా ఆలోచించడం చేయలేరని వివరించారు. అందువలన డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగిస్తే, ఏకాగ్రత తప్పి ప్రమాదాలు జరుగుతాయన్నారు. విధిగా డ్రైవర్లు రోజూ వ్యాయామం చేయాలని, శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. డ్యూటీలో కుటుంబసమస్యలు మరచి పోవాలని, తనపై 50మంది ప్రయాణికుల ప్రాణాలు ఆధారపడి ఉన్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రముఖ న్యాయవాది, లోక్ అదాలత్ సభ్యులు ఐ సాయిప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంట్ ఆమోదించిన క్రొత్త చట్టాల కారణంగా ప్రమాదాలు చేసే డ్రైవర్లకు కఠిన శిక్షలు ఉంటాయని, హిట్ అండ్ రన్ కేసులో భారీ జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా ఉంటుందని, ఈ విషయాలు మదిలో ఉంచుకుని డ్రైవర్లు విధి నిర్వహణ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ యాజమాన్యం పిలుపు మేరకు నెల రోజుల పాటు కార్మికులకు ప్రమాద రహిత డ్రైవింగ్‌పై అవగాహనా కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కుటుంబసభ్యులతో కౌన్సిలింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఎస్‌కె ఖాజా మొహిద్దీన్, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యం.రామకృష్ణ, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు.

వేమిరెడ్డిని కలిసిన నాయకులు

వేమిరెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం

రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ జెడ్‌పిటిసి, వైసిపి సీనియర్ నాయకులు దుగ్గిరెడ్డి గురువారెడ్డి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య సోమవారం నెల్లూరులోని వేమిరెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉంటూ సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని విపిఆర్ ఆకాంక్షించినట్లు వారు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ రాజకీయాలపై చర్చించి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అఖండ విజయం సాధించేలా కృషి చేయాలని విపిఆర్ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పాముల రమణయ్యలకు సూచించినట్లు సమాచారం.

'స్నేహ యూత్' సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-కావలి : శ్రీ కలుగోళ శాంభవి దేవి సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా వెంకటేశ్వర థియేటర్ వద్ద స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం రాత్రి పాల్గొన్నారు. స్నేహ యూత్ ఆహ్వాన కమిటీ వారు కావ్య క్రిష్ణారెడ్డి గారిని సాధారంగా ఆహ్వానించి గజమాలతో ఘనంగా సత్కరించారు. తమ అభిమాన నాయకుడితో యువత సెల్ఫీలు దిగుతూ సంబర పడ్డారు. తమ అభిమాన నాయకుడు క్రిష్ణారెడ్డిని తమ భుజాలపై మోసుకుంటూ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం నిర్వహించిన స్నేహయూత్ వారిని క్రిష్ణారెడ్డి అభినందించారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

సంక్రాంతిని పురస్కరించుకొని బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలోని అనాథలకు మువ్వల నారాయణ మెమోరియల్ తరపున మువ్వల నారాయణ కుమారుడు మువ్వల రవీంద్ర కోడలు హిమబిందు దుస్తులు, స్వీట్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మువ్వల నారాయణ మెమోరియల్ అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మువ్వల వెంకటనారాయణ మెమోరియల్ తరుపున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు ఆదరణకేంద్రంలో డొనేషన్ అందజేశామన్నారు. హైకోర్టు న్యాయవాది మువ్వల రవీంద్ర మాట్లాడుతూ ఆదరణకేంద్రానికి తనవంతు సహకారం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వసుద కల్యాణ్, బెల్లంకొండ లక్ష్మిప్రసూన, వెంగలసెట్టి కొళ్యాణి, పసుపులేటి ప్రవీణ్, తదితరులు పోల్గొన్నారు.

బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట

కప్‌ను అందజేస్తున్న పసుపులేటి సుధాకర్

బిట్రగుంటకు రైల్వే క్రీడల పరంగా పూర్వ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పసుపులేటి సుధాకర్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా బిట్రగుంటలో నిర్వహించిన జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ బిట్రగుంట క్రీడలకు పుట్టిల్లు అని తెలిపారు. ఫుట్బాల్, క్రికెట్, అథ్లెటిక్స్ వివిధ క్రీడల్లో క్రీడాకారులు రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించినట్లు తెలిపారు. కొంతమంది క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు, శిక్షణ లేకపోవడం వల్ల వెనుకబడిపోవడం జరిగిందని తెలిపారు. పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో స్కూల్లో కాలేజీల్లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఆటల పోటీలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో ఒత్తిడిని జయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు, సీనియర్ క్రీడాకారులు మనో, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని లింగంగుంటలో పేద ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా డిసిసి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సంక్రాంతి పండుగకు ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఆలోచనతో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగరోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన పనులకు తమ స్వంత నిధులు వినియోగించి పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

18న ఎన్‌టిఆర్ వర్ధంతి

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణం లోని బస్టాండ్ సెంటర్‌లో 18వతేదీ గురువారం జరిగే విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను అన్నదాన కార్యక్రమం ఘనంగా జరుగునని టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంఎల్ఎ ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకటరామారావు, ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్, పరిశీలకులు వికాస్ హరికృష్ణ పాల్గొంటారని, మండలంలోని టిడిపి, జనసేన కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

లక్ష మొక్కల పెంపకానికి శ్రీకారం

ప్రజాశక్తి-వరికుంటపాడు : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వరికుంటపాడు మండలం మహమ్మదాపురం గ్రామంలో అభయశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేనేజింగ్ ట్రస్టీ చంద్ర అబ్బయ్య నాయుడు మంగళవారం లక్ష మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తమ అభయశ్రీ ఫౌండేషన్ ద్వారా ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం అనువాయితీగా వస్తుందని, ఈ క్రమంలో నూతనంగా ఒక కార్యక్రమం చేపట్టాలన్న సంకల్పంతో చంద్రన్న హరితవనం అనే కార్యక్రమం ద్వారా లక్ష మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టామని గ్రామస్తుల సహకారంతో 120 మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. లక్ష మొక్కలు పూర్తయ్యే వరకు ఈ కార్యక్రమం నిరంతరాయంగా సాగుతూ ఉంటుందని గ్రామస్తుల సహకారంతో మాజీ శాసనసభ్యులు బొలినేని వెంకట రామారావు సహకారంతో ఈ కార్యక్రమం పూర్తయ్యే వరకు అభయశ్రీ ఫౌండేషన్ శ్రమిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సభ్యులు చంద్ర హరిబాబు, అంబటి శ్రీనివాసులు, ట్రస్ట్ గౌరవాధ్యక్షులు చంద్ర వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

కుర్ర పల్లి కాశీనాయన సెంటర్లో వైసిపి నేతల ఆధ్వర్యం లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం మాజీ జెడ్‌పిటిసిలు గురవారెడ్డి పాముల రమణయ్యకు వైసిపి నేతలు, గ్రామస్తులు ఘన సన్మానం చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ వైసిపి నేతలు కల్లూరి రాజారెడ్డి, మేరీ, భాస్కర్ రెడ్డి, గ్రామస్తులతో ఇలా సత్కరించడం సంతోషదాయకమని వారిని అభినందించారు. మూడు పంచాయతీలు గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాల నుండి వచ్చి గ్రామాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారని దాంతో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయని ఆయన తెలిపారు. ఇలాగే మరెన్నో పండగలను అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నూతన సంక్రాంతిని జరుపుకోవాలని విభేదాలకు తావు లేకుండా సంతోషంగా పండుగ మూడు రోజులు గడిపి విద్యార్థులు యువతి ఇతర ప్రాంత వాసులు క్షేమంగా తిరిగి ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి, పూజర్ల వెంకటనారాయణ రెడ్డి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకల్లో పసుపులేటి దంపతులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో సోమ, మంగళవారాల్లో పసుపులేటి సుధాకర్, ఆయన సతీమణి సుగుణమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఊరేగింపుతో పసుపులేటి సుధాకర్‌కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పసుపులేటి పేరిట నూతన ఏడాది క్యాలెండరును ఆవిష్కరించారు. కళుగోల శాంభవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. వారందరికీ అభివాదం చేస్తూ పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. కావలి పట్టణ అభివృద్ధి తన లక్ష్యమని, నియోజకవర్గంలో విద్య,ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పుష్కలంగా తీసుకువచ్చేందుకు అమ్మవారి దయతో అన్ని విధాల ప్రయత్నం చేస్తానని సుధాకర్ హామీనిచ్చారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, నియోజకవర్గంలో పాడి పంటలు సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నారు.

రూ.40లక్షలు మంజూరు

ప్రజాశక్తి-అల్లూరు : ఇసుకపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనిలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు జవ్వగు లక్ష్మీపురం ఎస్‌సి సాల్ట్ సొసైటీ వారికి, శంభుని పాలెం సాల్ట్ భూములకు రహదారి కోసం రూ.40 లక్షలు ఎంపి నిధుల నుంచి మంజూరు చేసినట్టు తెలియజేశారు. అనంతరం రహదారి పనులను పరిశీలించి, బిఎంఆర్ సొంత నిధులతో పేదలకు ఇళ్ల స్థలాలకు త్వరలో పట్టాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీద రమేష్, బీద చైతన్య, తందివాసు, సర్పంచ్ రంజిత్, బీద పెదబాబు, మునిరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసిపిలో ఉదయగిరి వాసులకు పదవులు

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపిలో ఉదయగిరి వాసులకు జిల్లా పదవులు కల్పించడంపై వారికి అభినందన సభ నిర్వహించారు. శనివారం స్థానిక ఎబిఎం చర్చిలో అభినందన సభ ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మండల కన్వీనర్ జి.ఓబుల్ రెడ్డి మాట్లాడారు. లక్కినేని అశోక్ కుమార్‌కు క్రిస్టియన్ మైనారిటీ జిల్లా జనరల్ సెక్రటరీగా లక్కినేని సామ్రాట్‌కు ఐటి వింగ్ జిల్లా సెక్రటరీగా నల్లిపోగు ప్రసాద్‌కు క్రిస్టియన్ మైనార్టీ జాయింట్ సెక్రటరీగా పదవులు పొందినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్కినేని అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఉదయగిరి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డికి పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో షంషేర్, ఉప సర్పంచ్ ముర్తుజా, ఉప్పుటూరి శ్రీను, ఇత్తడి రమణయ్య, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

'బీస్' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

కావలి బీస్ (బలిజ ఎంప్లాయిస్ అసోసియేషన్ సేవాసమితి) ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగుల అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఫర్ స్టేట్, శ్రీ కొండపల్లి శ్రీనివాసులు వారి నూతన సంవత్సర క్యాలెండరును అళహరి సుధాకర్‌కు అందించారు. కార్యక్రమంలో బండికోటి చలపతి, తోట వెంకటేశ్వర్లు, పాసం శ్రీనివాసులు, పాసం రమేష్, అళహరి ఆది నారాయణ మూర్తి, తిరుమల, కొండపల్లి శ్రీనివాసులు, నామల చంద్రశేఖర్, రమేష్ తదితరులు, జనసేన నాయకులు, వెంకయ్య, సుధీర్, శరణ్, కృష్ణయ్య, శ్రీను, నవీన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.